నవభూమి
జిల్లా అనుబంధం
23 నవంబర్,2024 శనివారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

అనుచిత,అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై

# చర్యలు తీసుకోండి

- మాజీ సీఎం జగన్‌పై సోషల్ మీడియాలోఅనుచిత,అసభ్యకర పోస్టులు
- మాజీ మంత్రి,ఉమ్మడి జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి
- వేదాయపాలెం పోలీస్ స్టేషన్లో వైసిపి నాయకులతో ఫిర్యాదు చేసిన కాకాణి




**నెల్లూరు,నవంబర్ 22,(నవభూమి)::** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత,అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నెల్లూరు నగరంలోని వేదాయపాళెం (5వ పట్టణ) పోలీసులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్నారని,టిడిపి సోషల్ మీడియా పోస్టులపై ఫిర్యాదు చేసినా,వారి మీద ఇంతవరకు చర్యలు తీసుకోవడంలో పోలీసులు మీన మేషాలు లెక్కిస్తున్నారన్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే టీడీపీ నేతలు జగన్మోహన్ రెడ్డిపై అనుచిత పోస్టులు పెట్టిన వాళ్ళ ఐడిలు సేకరించి.. పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు.రాజ్యాంగం అందరికీ ఒక్కటే.. వైసీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నట్లే.. టీడీపీ కార్యకర్తలపై ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు.బ్రిటిష్ పాలనలో కూడా ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితులు లేవన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బాధపెట్టిన ఏ ఒక్కరిని విడిచి పెట్టమని హెచ్చరించారు.కూటమిలో భాగస్వామ్యం అయిన బిజెపి దళిత నేత ఆవేదనను తెలియజేస్తే, తనపై కేసులు పెట్టారని తెలిపారు.ఒక దళిత నాయకుని వద్ద లంచం అడిగిన సోమిరెడ్డిపై కేసు పెట్టకుండా, తనపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు.రేపు అనేది ఉందనే విషయాన్నీ టీడీపీ నేతలు గుర్తు పెట్టుకోవాలన్నారు.టీడీపీ నేతలే ఫెక్ ఐడిలు క్రియేట్ చేసి.. వైసీపీ కార్యకర్తలు పోస్ట్ లు పెట్టారని అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు.తన పిలుపుపై భారీగా తరలివచ్చి విజయవంతం చేసిన జిల్లాలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,ప్రజలకు,జగన్మోహన్ రెడ్డి అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ,సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య,రూరల్ ఇంచార్జ్ విజయ కుమార్ రెడ్డి,మాజీ డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి,మాజీ విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,డీసీసీబీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీల్ అహ్మద్,ముఖ్య నేతలు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



నారా లోకేష్‌బాబుని, మంత్రులను కలిసిన


# ఎమ్మెల్యే పరిటాల సునీత

- రాప్తాడు నియోజకవర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విజ్ఞప్తులు
- పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్లు, తాగునీరు, రైతు
- పంచాయతీ రాజ్, రెవెన్యూ సమస్యలపై విజ్ఞప్తులు
- సానుకూలంగా స్పందించిన లోకేష్ సహా పలువురు మంత్రులు

**అనంతపురం నవంబర్ 22 నవభూమి** రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే పరిటాల సునీత 2వ రోజు శ్రీ నారా లోకేష్ బాబు తో పాటు పలువురు మంత్రుల్ని కలిశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె శుక్రవారం మంత్రులు నారా లోకేష్, అచ్చన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డీని కలిశారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి వివరించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో ప్రకాష్ రెడ్డికి సంబంధించిన రాక్రీట్ సంస్థ చేసిన దోపిడీ, పింఛన్లు, రేషన్ కార్డుల తొలగింపు, భూ అక్రమాలు వంటి వాటి గురించి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై కచ్చితంగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడుని కలిసి రైతు సమస్యలపై విజ్ఞప్తి చేశారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వడంతో పాటు 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా 90శాతం సబ్సిడీ డ్రిప్ మంజూరు చేయాలన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సబ్సిడీలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో తెలుగు దేశం పార్టీ సానుభూతిపరుల రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారని.. నేటికీ అవి పునరుద్ధరించలేదన్నారు.

దీని వలన చాలా మంది పార్టీ సానుభూతి పరులు నష్టపోతున్నారన్నారు. కొత్త పథకాలకు కూడా అర్హత కోల్పోతున్నారని వివరించారు. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి ఆత్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాలకు భవనాలు మంజూరు చేయాలన్నారు. డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఓఎస్డీని కలిశారు. పండమేరు బ్రిడ్జి నిర్మాణానికి 1.8 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నియోజకవర్గంలో పలు గ్రామాలకు రోడ్లు మంజూరు, పెండింగ్ లో ఉన్న త్రాగునీటి పథకాల అంశాల గురించి వివరించారు. వీటిన్నింటిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు..



# గవర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మళ్ల సురేంద్రకు ఘనసన్మానం




**దెందులూరు. నవంబర్ 22 నవభూమి** టిడిపి కూటమి ప్రభుత్వం గవర కులస్తుల అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తూ గవర రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని దెందులూరు నియోజకవర్గం క్లస్టర్ ఇన్చార్జ్ . ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు అన్నారు. గొల్లపూడి బీసీ భవన్ లో అంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పరేషన్ ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ మళ్ళ సురేంద్ర కి బొడ్డేటి మోహన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు మరియు దెందులూరు నియోజకవర్గ క్లస్టర్ ఇంఛార్జి బొడెట్టి మోహన్ బాబు, రాష్ట్ర టీడీపీ బీసీ సాధికార సమితి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాళ్ళ హరిబాబు లు నూతన కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర ను షాలు బొకేతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెనుగంటి వెంకట రాంబాబు, మళ్ళ వెంకటేశ్వరరావు, పిల్లా శివ, జనసేన యువనాయకులు చదరం విద్య సాయి తదితరులు పాల్గొన్నారు

# మల్లవల్లి ఉన్నత పాఠశాలలో ప్రతిభ పురస్కారాలు



**దెందులూరు నవంబర్ 22నవభూమి** క్రమశిక్షణ ప్రణాళిక నిరంతర సాధన తో సాధించలేని విజయాలు ఏవి ఉండవని మానవత సంస్థ రాష్ట్ర కన్వీనర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు శుక్రవారం మల్లవల్లి ఉన్నత పాఠశాలలో ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు అనంతరం నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసం పై స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ మానవతా డైరెక్టర్ రామచంద్రరావు కార్యదర్శి గణేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతులవిద్యార్థులకు వెయ్యి రూపాయలు 500 రూపాయలు చొప్పున 9000 రూపాయలు నగదును అందించారు.

# కమిషనర్ సూర్యతేజను మర్యాదపూర్వకంగా కలిసిన మెప్మా నూతన పిడి రాధమ్మ

**నెల్లూరు,నవంబర్ 22,(నవ భూమి)::** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) నెల్లూరు జిల్లా నూతన ప్రాజెక్ట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. రాధమ్మ నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజను శు క్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## సోమవరపు పాడులో ఘనంగా వికార్ జనరల్ డాక్టర్

# ఫాదర్ పి బాల జన్మదిన వేడుకలు

◆ ఫాదర్ బాలకు శుభాకాంక్షలు చెప్పిన పలువురు ప్రముఖులు









**దెందులూరు.నవంబర్ 22 నవభూమి** ఉమ్మడి జిల్లాతో పాటు దెందులూరు నియోజకవర్గం లో విద్యా .వైద్యం .ఆధ్యాత్మిక సేవలు విస్తృతంగా చేస్తున్న ఆర్ సి ఎం ఏలూరు పీఠం వికార్ జనరల్ . సోమవరపుపాడు సెయింట్ జాన్స్ బీఈడీ మరియు డిఈడి కాలేజీ లో కరెస్పాండెంట్ డాక్టర్ ఫాదర్ పి బాల జన్మదిన వేడుకను సెయింట్ జాన్స్ విద్యాసంస్థలు .స్వచ్ఛంద సంస్థలు .విద్య .వైద్య .సామాజిక సేవా రంగాల ప్రతినిధుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం ద౯ందులూరు మండలం సోమవరప్పాడు సెయింట్ జాన్స్ విద్యాసంస్థలో ఏలూరు పీఠం ప్రథమాధిపతి ములగడ జాన్ కు నమ్మకపాత్రునిగా ప్రస్తుత పీఠాధిపతి పొలిమేర జయరావుకు ఉత్తమ సహాయకునిగా అందిస్తున్న రెవరెండ్ ఫాదర్ పి బాల జన్మదిన వేడుకలు. పలువురు ఫాదర్ రెవ మోజస్ . ఏలూరు అంబికా గ్రూప్ అఫ్ కంపెనీస్ ఎండి అంబికా రాజా తో పాటు పలువురు ప్రముఖులు ఫాదర్ పి బాల కు జన్మదిన శుభాకాంక్షలు. తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాదర్ బాల సేవలు ఆదర్శనీయం. నీడాబరం నీతి నిజాయితీ అపార అనుభవం ప్రేమ సేవలకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ ఫాదర్ పి బాల గా సర్వత్ర కొనియడ బడుతున్నారని ఫాదర్ బాల కుటుంబంలో ఐదుగురు వివిధ అంశాల్లో పరిశోధనలు చేసి డాక్టరే ట్లు తీసుకోవడం ప్రత్యేక రికార్డ్. ప్రస్తుతం సోమవరప్పాడు సెయింట్ జాన్స్ డి ఈ డి కళాశాల ప్రిన్సిపల్ కరెస్పాండెంట్ గా ఏలూరు పీఠం వికార్ జనరల్ గా పనిచేస్తున్నారు. పేదల పెన్నిధిగా ఐక్యత పెంపొందించేందుకు మార్గదర్శిగా 27 సంవత్సరాలుగా ఏలూరు పీఠం పరిధిలో ఆధ్యాత్మిక విద్య వైద్య సేవ మౌలిక వసతులు కల్పన లో ఫాదర్ బాల అందించిన సేవలు ప్రశంసనీయం.క్రీస్తుతో 13140 రోజులు సుదీర్ఘ ప్రయాణం.క్రీస్తులో ఆధ్యాత్మికంగా 13140 రోజులు సుదీర్ఘంగా ప్రయాణం చేయడం తనకు ఆశీర్వాదంగా భావిస్తున్నానని సర్వేశ్వరుని దీవెనలు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో తాను పయనిస్తున్నానని వికార్ జనరల్ ఫాదర్ బాల అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఫాదర్ బాలకు కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## చట్టాల పట్ల ప్రజలందరూ

# అవగాహన కలిగి ఉండాలి

◆ సాంఘిక రుగ్మతుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించిన డిఎస్పి

◆ చట్టాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

◆ ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్






**ఆత్మకూరు,నవంబర్ 22,(నవభూమి)::** సాంఘిక రుగ్మతుల నియంత్రణకు,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అడ్డుకునేందుకు,రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో సాంఘిక రుగ్మతుల నియంత్రణపై ప్రజలకు ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి వేణుగోపాల్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరాల నియంత్రణకు,అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండేందుకు, ముఖ్యంగా రోడ్డు ప్రమాద నివారణకు,నగరంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు చట్టాలపై ప్రజలకు అవగాహన ఉండేందుకు ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు చట్టాల పట్ల అవగాహనతో మెలగాలని, చట్టాలు ఉల్లంఘించి,సోషల్ మీడియా వేదికగా అసభ్య పోస్టులు పెట్టినా,మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా,గంజాయి డ్రగ్స్ లాంటివి ఉపయోగించినా,రవాణా చేసినా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కాబట్టి ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సత్ప్రవర్తనతో మెలగాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ గంగాధర్, ఎస్ఐ జిలానీ భాష,పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో బీసీ నేత రాష్ట్ర టిడిపి నాయకులు పిల్లల శీను యాదవ్ జన్మదిన వేడుకలు





దెందులూరు నవంబర్ 22 నవభూమి రాష్ట్ర యాదవ సంఘం నాయకులు. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నేత పిల్లల శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ బాబు ఆధ్వర్యంలో పిల్లల శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లల శ్రీనివాస్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయ్యప్ప రాజు గూడెం లో ని మండల ప్రజా పరిషత్ పాఠశాల, స్కూల్లో అయ్యప్పరాజు గూడెం గ్రామంలో,కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల, సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పెన్నులు పుస్తకాలు అందజేశారు. అనంతరం విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని భోజనాన్ని పిల్లల శ్రీను యాదవ్ విద్యార్థులు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో టీడీపీ అభిమానులు కార్యకర్తలతో పాటు శ్రీనివాస హార్వెస్టింగ్ సరపర సంస్థ అధినేత. పేరం శ్రీనివాస్ యాదవ్ . ప్రైవేట్ విద్యుత్ వర్కర్ కొప్పుల చంద్రరావు తో పాటు పలువురు శ్రీనివాస్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అయ్యప్ప రాజు గూడెం తో పాటు పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన.భాజాపా పార్టీ జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు

## పాఠశాల పనివేళలు పాత టైమ్‌టేబుల్ ప్రకారం కొనసాగాలి



దెందులూరు నవంబర్ 22 నవభూమి పాఠశాలల పని వేళలు పాత టైం టేబుల్ ప్రకారమే కొనసాగాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కలపాల సురేష్ డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానం లనే కొనసాగి స్తు న్నారని అప్పటి కంటే ఇప్పుడు యాప్ లు ఎక్కువై టీచర్స్ పై భారం పెరిగి వారికి మనశాంతి లేకుండా చేస్తున్నారని టీచర్స్ ఆందోళన చెందుతున్నారన్నారు. అందులో భాగంగానే పనివేళలు పెంపు..ఒక పక్క విద్యా హక్కు చట్టం అంటారు..మరో పక్క వాటి తుంగలో తొక్కుతారు...ఆంధ్రప్రదేశ్ ను ప్రయోగశాలగా చేస్తూ విదేశాల్లో ఫెయిల్ అయినా ఫార్ములా లను అత్యధిక జనాభా, అత్యంత పేద పిల్లలు చదివే గవర్నమెంట్ పాఠశాల లో .ప్రయోగాలు చేస్తున్నారని....ఆపరేషన్ సక్సెస్ బట్ పేషెంట్ డైడ్... అన్న చందం గా తయారు అయిందన్నారు .మన ఎడ్యుకేషన్...అధికారులకు గ్రౌండ్ లెవెల్ లో ఉన్న సమస్య లు వారికి అర్థం కావు..ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై ప్రయోగాలు మానుకొని టీచర్స్ కు బోధన పై, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవకాశా లు ఇవ్వాలని %+ూ%. 117 ను రద్దు చేసి 1 తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాల లు బలోపేతం చేస్తే ప్రభుత్వ పాఠశాల లో చేరికలు మళ్ళీ పెరుగుతాయని ప్రభుత్వం నకు విజ్ఞప్తి చేస్తున్నామని. డిడిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి... కలపాల సురేష్ కుమార్ అన్నారు

## మధ్యాహ్నభోజన వికటించి చికిత్సపొందుతున్న చిన్నారులను

# పరామర్శించిన మాలమహాసేన జాతీయ అధ్యక్షులు




దెందులూరు నవంబర్ 22 నవభూమి ఫుడ్ పాయిజన్ అయి ఆసుపత్రిలో ఉన్న విద్యార్థులను మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలగా రవికుమార్. ఉపాధ్యక్షులు నల్లమిల్లి శంకర్. దెందులూరు మండల మాల మహాసేన మండల అధ్యక్షులు నిట్టాశ్రీను .పల్లా యేసోబు లు పరామర్శించారు.దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామంలోని దళిత వాడ లో ప్రభుత్వ ఎంపీపీ పాఠశాలలో 9 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తీసుకుని అస్వస్థకు గురికావడం బాధాకరమని జోగన్నపాలెం గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో అస్వస్థకు గురైన విద్యార్థులను ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వపసుపత్రిలో పలువురు దళిత సంఘం నాయకులు ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులనురామర్శించారు. ఘటన జరిగిన వివరాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అస్వస్థతకు గురైనటువంటి చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను వారు కోరారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి ఘటనలు పునరుతం కావాలని చూసుకోవాలని వారు కోరారు. ఆయనతోపాటు పల్లవారిగూడెం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పల్లా ఏసోబు. వైఎస్ఆర్ సీపీ నేత. కొమిరేపల్లి వైసిపి నాయకులు చట్టుమాల బాలకృష్ణ. దళిత సంఘం నేత కొమ్మిన ఆగస్టీన్. తోటరాజు. తదితరులు విద్యార్థులను పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

# ప్రైవేట్ కేసులకూ వెనుకాడం

- వైఎస్ జగన్‌పై అసభ్యకర పోస్టింగ్స్‌పై చర్యలు తీసుకోవాలి
- చట్టాన్ని కొందరికి చుట్టంగా మారుస్తామంటే ఉపేక్షించం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ



అనంతపురం నవంబర్ 22 : నవభూమిబ్యూరో ‘చట్టం అనేది అందరికీ ఒకేలా వర్తించాలి. కానీ ఈ రోజు చట్టాన్ని కొందరికి చుట్టంగా మారుస్తామంటే ఉపేక్షించేది లేదు. వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన పోస్టింగ్స్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రైవేట్ కేసులు వేయడానికి వెనుకాడము” అని అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై అసభ్యకరంగా సోషల్ మీడియాలో చేసిన పోస్టులపై అనంతపురం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైసీపీ లీగల్ సెల్ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. నారా లోకేష్, వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడుకు చెందిన ‘ఎక్స్’ (ట్విట్టర్) ఖాతాల నుంచి చేసిన పోస్టులను సీఐ శ్రీకాంత్ యాదవ్‌కు అనంత వెంకటరామిరెడ్డి వివరించారు. సదరు ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మీడియాతో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జగన్‌పై చేసిన మార్ఫింగ్ పోస్టులు తమ మనోభావాలు గాయపరిచేలా ఉన్నాయన్నారు. ప్రస్తుతం మంత్రులుగా ఉన్న లోకేష్, అచ్చెన్నాయుడు, అనిత, స్పీకర్ అయ్యన్నపాత్రుడుపై ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేసు రిజిస్టర్ చేసి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. నారా లోకేష్ ఆఫీస్‌లోనే ఈ పోస్టింగ్స్‌లు తయారు చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఎవరైనా సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసిన పోస్టులు చేస్తే చర్యలు తీసుకుంటామని చంద్రబాబు చెబుతున్నారని, కానీ అవి మాటలకే పరిమితం అవుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాకుండా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. అందరికీ సమానంగా చట్టం అమలు అయ్యేలా చూడాలని కోరారు. తాము చేసిన ఫిర్యాదును రిజిస్టర్ చేయకపోతే చట్టపరంగా ముందుకెళ్తామని, ప్రైవేట్ కేసులకూ వెనుకాడేది లేదని అన్నారు. న్యాయపరంగా ఎంతవరకైనా వెళ్తామని స్పష్టం చేశారు. అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై అవమానకర రీతిలో పోస్టింగ్స్ పెడుతున్నారని, వీటిని అరికట్టాలన్నారు. ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దోషులను శిక్షించాలన్నారు. ఏపీ సోషల్ మీడియా ఖాతాల్లోంచి అసభ్యకర పోస్టింగ్స్ చేశారో ఆ వివరాలను సీఐకి అందజేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, సోషల్ మీడియా కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని తెలిపారు. జగన్‌ను కించపరిచేలా ఐ టీడీపీ సోషల్ మీడియా ఖాతా నుంచి అసభ్య పోస్టింగ్స్ పెడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై న్యాయపరంగా ముందుకెళ్తామన్నారు. వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు ఉమాపతి మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై పెట్టిన అసభ్యపోస్టింగ్స్‌పై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కేసు రిజిస్టర్ చేయని పక్షంలో న్యాయపరంగా కోర్టును ఆశ్రయించి కేసు రిజిస్టర్ అయ్యేలా చూస్తామన్నారు.

## రాయితీ విత్తనాలు రైతులు సద్వినియోగ పరచుకోండి: సర్పంచ్ కళావతి



మాడుగుల నవంబర్ 22 నవభూమి రైతులకు రాయితీ పై మినుము లు , పెసలు పంపిణీ చేస్తున్నామని , వాటిని రైతులు ఉపయోగించుకోవాలని సర్పంచ్ ఎడ్ల కళావతి , మాజీ ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాస రావు అన్నారు.శుక్రవారం మాడుగుల లో రైతు సేవా కేంద్రం వద్ద మండల వ్యవసాయ అధికారి ఎమ్.వాసుదేవ రావు ఆధ్వర్యం లో రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 65 క్వింటాళ్ల మినుములు , 35 క్వింటాళ్ల పెసలు వంటి విత్తనాలు రైతు సేవా కేంద్రం లో సిద్ధం గా ఉన్నాయని చెప్పారు.అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై ఎక్సైజ్ ఉక్కుపాదం



**కొత్తపేట, నవభూమి** :బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతామని కొత్తపేట ఎక్సైజ్ సీఐ కే కాత్యాయని హెచ్చరించారు. శుక్రవారం కొత్తపేట ఎక్సైజ్ కార్యాలయంలో స్థానిక విలేఖరులతో ఆమె మాట్లాడుతూ బెల్టు షాపుల నిర్వహణకు ఎటువంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి బెల్ట్ షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కొత్తపేట ఎక్సైజ్ పరిధిలో అక్టోబర్ ఒకటి నుండి ఇంతవరకు బెల్ట్ షాపుల నిర్వాహకులపై 27 కేసులు నమోదు చేసి, 28 మందిని అరెస్టు చేసామని, 58 లీటర్ల మద్యం గల112 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని ఆమె తెలిపారు. అలాగే 17 నాటుసారా కేసుల్లో ఎనిమిది మందిని అరెస్టుచేసి 66 లీటర్లు నాటుసారాను స్వాధీనం చేసుకున్నామని ఆమె తెలిపారు. అంతే కాకుండా ఎక్సైజ్ తనిఖీల్లో 7700 లీటర్ల బెల్లం ఉటను కనిపెట్టి ధ్వంసం చేసినట్టు ఆమె వివరించారు. ఎక్సైజ్ పోలీసు బృందాలు గ్రామాల్లో జల్లెడ పడుతున్నాయని,బెల్ట్ షాపుల ఏర్పాటు, నాటుసారా తయారీ విక్రయాలు ఏమూల జరుగుతున్నా శిక్షలు తప్పవని హెచ్చరించారు . కొత్తపేట ఎక్సైజ్ పరిధిలో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్టు తెలిస్తే 9440902423 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని వెంటనే స్పందిస్తామని ఆమె తెలిపారు.

# విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలి

### అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,నవంబర్ 22,(నవభూమి)::** 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రైవేటు విద్యాసంస్థలలో చదివే పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అసెంబ్లీలో గళం విప్పారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,ఆయా కళాశాలలో సర్టిఫికెట్లు కూడా తీసుకోలేకపోతున్నారని,కాబట్టి ఎప్పటిలోగా చెల్లిస్తారు అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని వర్తింప చేస్తున్నారా? లేదా అని ప్రశ్నించారు.ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ పాత బకాయిలు 3000 కోట్లు ఉన్నాయని,3 విడతలలో చెల్లిస్తామని మంత్రి తెలిపారు.పీజీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ పరిశీలనలో ఉందని వచ్చే సంవత్సరం నుంచి ప్రవేశ పెడుతామని అన్నారు.ఈ సంవత్సరం నుంచి కళాశాలాల అకౌంట్ లో ఫీజు రీయింబర్స్మెంట్ వేస్తామని మంత్రి సమాధానమిచ్చారు. 2024-25 విద్యా సంవత్సరానికి కళాశాలలకు ఫీజు ను వేసే సందర్భంలో పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ను వేస్తారా అని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మంత్రిని అడగగా గత సంవత్సరం లాగానే ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేస్తామని మంత్రి తెలిపారు..

# అసెంబ్లీ అంచనాల కమిటీ మెంబర్గా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**అమరావతి, పర్చూరు, నవంబర్ 22 (నవభూమి)** అసెంబ్లీ అంచనాల ఎస్టిమేట్ కమిటీ సభ్యునిగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్నికయ్యారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్ లో ఎన్నిక జరిగింది. ఎన్నికల్లో అసెంబ్లీ కమిటీలలో కీలక శాఖలలో ఒకటైన అంచనా కమిటీలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రాధాన్యత లభించింది. రాష్ట్ర అభివృద్ధికి పనుల అంచనాల కమిటీ కీలకంగా ఉంటుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆయా కమిటీ ఎన్నికల్లో పాల్గొన్నారు. అంచనాల కమిటీ మెంబర్గా ఎన్నికైన ఎమ్మెల్యే ఏలూరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.




### చింతూరు పరిధిలోని ఐసిడిఎస్‌లో

# పర్సంటేజ్ వసూళ్ల పర్వం

- సూపర్వైజర్ సత్యవతి పై తక్షణమే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్

**చింతూరు నవభూమి న్యూస్** : చింతూరు ఐసిడిఎస్ పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడి వర్కర్లు పెట్టినటువంటి ఫీడింగ్ సంబంధించి వెజిటేబుల్,ఫైర్ హుడ్ బిల్లులు వర్కర్లకి చెల్లించే దానికి వర్కర్ల వద్ద నుండి 10% పర్సంటేజీ డబ్బులు వసూలు చేస్తున్న సూపర్వైజర్ సత్యవతి పై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోని విధుల నుండి తొలగించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు అతి తక్కువ వేతనాలతో సెంటర్లు నిర్వహణ చేస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఒకపక్క ఆందోళన చేస్తుంటే,సెంటర్లో ఫీడింగ్ పెట్టే దానికి అవసరమైనటువంటి వెజిటేబుల్, గ్యాస్ కు సంబంధించి బిల్లులు అధికారులు చెల్లించాలి. కాని ఆ బిల్లులు కావాలంటే 10% పర్సంటేజ్ డబ్బులు ఇవ్వాల్సిందేనని చింతూరు ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఉన్న వర్కర్లు అందరికీ సూపర్వైజర్ సత్యవతి హుకుం జారీ చేసి 10 శాతం పర్సంటేజీ వసూలు చేయడం దారుణమని అన్నారు. గ్రేడు టు సూపర్వైజర్ గా అంగన్వాడి వర్కర్ నుండి ప్రమోషన్ తో వచ్చినటువంటి సత్యవతి వర్కర్లని వేధిస్తూ సత్యవతి చూసే సెక్టార్ లోనే కాకుండా మిగతా సెక్టార్ లో కూడా బెదిరించి మరి 10 శాతం పర్సంటేజీలు వసూలు చేస్తుందని అన్నారు. పర్సంటేజీ డబ్బులు ఇవ్వకపోతే బిల్లులు రావని బెదిరిస్తున్నారని అన్నారు. ఇప్పటికే పర్సంటేజీ డబ్బులు ఇవ్వకపోవడం వల్ల ఎనిమిది లక్షల బిల్లులు వెనక్కి పోయినాయి అని, ఇకనుండి అయినా ఇవ్వకపోతే బిల్లులు రావని చెప్పడం ఎంతవరకు సబబని అన్నారు. పెరిగిన ధరలతో పోల్చుకున్నప్పుడు వచ్చే బిల్లులు చాలా తక్కువగా ఉన్నాయని వాటిల్లో పర్సంటేజీలు వసూలు చేయడం అనేది దుర్మార్గమన్నారు.




ప్రశాంతంగా నడిచే చింతూరు ఐసిడిఎస్ ప్రాజెక్టుని అవినీతిమయంగా మార్చేందుకు సూపర్వైజర్ సత్యవతి ప్రయత్నిస్తుందని, పర్సంటేజీలు ఇవ్వని వర్కర్లపై వేధింపులకు పాల్పడుతుందని అన్నారు. ప్రాజెక్ట్ లో రెండో సి డి పి ఓ గా వ్యవహరిస్తూ ఐసిడిఎస్ ప్రాజెక్టులో అవినీతికి తెరలేపుతున్నారని అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు దీనిపై జోక్యం చేసుకొని సూపర్వైజర్ సత్యవతిని విధుల నుండి తొలగించాలని, వర్కర్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారుల స్పందించకపోతే ఈ పోరాటాన్ని జిల్లా వ్యాప్త ఉద్యమంగా మారుస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిఐటియు నాయకులు కారం సుబ్బారావు, పొడియం జానీ, కారం మనోజ్ పాల్గొన్నారు.

### నేరాలు జరుగక మునుపే ప్రజలు జాగ్రత్తలు తీసుకునేలా

# అవగాహన కల్పించాలి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంత పురం నవంబర్ 22 నవభూమి** నేరాలు జరిగాక ఎటూ చట్టపరమైన చర్యలు చేపడతామని... అదే ఏవైనా నేరాలు జరుగక మునుపే ప్రజలను అప్రమత్తం చేస్తూ వివిధ అంశాలపై అవగాహన చేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థులలో అవగాహన తీసుకురావడం ముఖ్యమన్నారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ ల మధ్య తేడా తెలియజేయడం, అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం మరియు స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, వరకట్నం మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు. మహిళలు, పిల్లలు నేరాలకు గురికాకుండా మనము ముందుగానే అవగాహన కల్పించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 541 కేసులు నమోదు చేశారు. రూ. 1,73,835/- లు ఫైన్స్ వేశారులి బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 104 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేశారు.ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు




అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 112 మందిని తనిఖీలు చేసి ఇద్దరిని పోలీసు స్టేషన్లకు తరలించారు.రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 157 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

# గిరిజన కుటుంబాలుకి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**బాపట్ల-నవభూమి:** బాపట్ల మండలం సూర్యలంక అడవి పంచాయతీలో 20 సంవత్సరాల నుంచి గిరిజనులు కుటుంబాలు నివాసం ఉంటున్నారని అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వంలోనైనా ఎస్టీలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఎస్టీలు కోసం పెట్టిన గ్రీవెన్స్ లో అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య , కొచ్చర్ల వినయ్ రాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి అర్జీ అందజేసినారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత



అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన శ్రీను, నాగరాజు, మగధారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష బిల్వార్చన





**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం పార్వతి మల్లేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన శుక్రవారం ఉదయం నుంచి వేదపండితులు శర్మ గారి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది భక్తులు స్వామివారి లక్ష బిల్వార్చన పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు సాయంత్రం స్వామివారి సన్నిధిలో సాయంత్రం అన్న సమధారణ జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు

## పట్టాలు ఇచ్చారు ఆన్లైన్ మరిచారు

### రెవెన్యూ అధికారులు తప్పిదాలు పేదలు పాలిట శాపాలు



**మాడుగుల నవంబర్ 22 నవభూమి** పట్టాలు ఇచ్చి ఆన్లైన్ మరి చారని,రెవెన్యూ అదికారులు తప్పిదాలు వలన పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆన్లైన్ నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి ఇరట నరసింహ మూర్తి కె భవానీ పేర్కొన్నారు.శుక్రవారం మాడుగుల తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ వమ్మలి రెవిన్యూ పరిధిలో ఉరలోవకోండ చుట్టు వి.జె.పురం యం.క్రిష్ణపురం వమ్మలి , రావికమతం మండలం కోమిరి గ్రామాల్లో సుమారుగా 450 మంది గిరిజనులు ధళితులు పెదలకు 6 విడతల భూపంపిణీ లో పట్టాలు మంజూరు చేసారని తెలిపారు.కాని భూములు ఆన్లైన్ చేయ లేదని తెలిపారు.ఆన్లైన్ చేయాలని పేదలు గత అనేక సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు చుట్టు తిరుగుతూనె ఉన్నారని తెలిపారు.ఇప్పటికే పేదలు ఈ భూము ల్లో జీడీ మామిడి తోటలు వేసుకొని ఉపాధి పోందుతున్నారని తెలిపారు.అయితే ఆన్లైన్ సమస్య పరిష్కారం కాక పోవడంతో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు స్కీములు అందడం లెదన్నారు.ఇది కేవలం రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాలని తెలిపారు.వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని వెంటనే ఆన్లైన్ సమస్య పరిష్కారం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## పబ్లిక్ బోరుకు మోటార్ బిగింపు

**మాడుగుల నవంబర్ 22 నవభూమి** అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామంలో పబ్లిక్ బోరు ను తమ సొంత బోరు గా మార్చుకొని మోటార్ బిగించి ఇష్టానుసారంగా వాడుకుంటున్న , సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం.గ్రామం లోని స్థానిక మోదమాంబ కోలనీ లో ఎన్ ఎస్ ఆర్ గొడౌన్ వెనుక భాగంలో వున్న పంచాయితీ బోరు ను అక్కడ ఓ ఆసామి ఆ బోరు కు మోటార్ బిగించి ఇష్టానుసారంగా దర్జాగా వినియోగిస్తున్నారు.ఇక్కడి ప్రజలకు తాగునీటి సమస్యలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇక్కడ బోరు నిర్మించడం జరిగింది. దీన్ని కొంత మంది తమ సొంత బొరు గా ఇష్టానుసారంగా బోరు కు మోటార్ బిగించడం ఏమిటని ఇక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ నాయకులు సహాయ సహకారాలతో గత ఏడాది కి పైగా ఇదే పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడి బోరు పరిస్థితిని గమనించి మోటార్ ను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వ్యూహం సినిమా నిర్మించింది అమిగోస్ సంస్థనే

- వైకాపా తరపున పిఠాపురం, మడకశిర తదితర చోట్ల ఓటర్లకు డబ్బు పంపిణీ
- నిర్వాహకులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయడం లేదు
- కూటమి ప్రభుత్వంలోనూ వారిదే హవాబి
- బిబాధిత గుత్తేదారు చంద్ర ఆరోపణ




**అనంతపురము నవంబర్ 22 నవభూమి** అనంతపురం జిల్లాలో అమిగో సంస్థ అధికారికంగా 150 కోట్లు ప్రభుత్వానికి బకాయి పడింది... అనధికారికంగా దాదాపు 1000 కోట్ల రూపాయలు దండుకొని వైకాపా తరపున గత ఎన్నికల్లో సింగనమల, కళ్యాణ దుర్గం, మడకశిర, పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం లో విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసిందని క్వారీ గుత్తేదారు చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు.... నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు కేసులు నమోదు చేయకపోవడం విచిత్రంగా ఉంది.... వారికే వత్తాసు పలుకుతూ మళ్లీ ఏ ఎం ఆర్ పేరుతో అమిగోస్ కు సీనరీస్ కలెక్షన్ కాంట్రాక్టు ఇవ్వడం రాష్ట్రవ్యాప్తంగా క్వారీ కాంట్రాక్టర్లలో చర్చానీయాంశంగా మారిందని కాంట్రాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి వాపోయారు.ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా " వ్యూహంబి " సినిమాను నిర్మించింది అమిగోస్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి నే అని ఆయన ఆరోపించారు... అందుకు సంబంధించిన ఆధారాలను ఆయన మీడియా ముందు ఉంచారు.మైనింగ్ విజిలెన్స్ డిపార్ట్మెంట్లో కీలక బాధ్యతలు నిర్వహించే విజయలక్ష్మిని విజయనగరంకు బదిలీ చేయడంతో అక్కడ అక్రమ వసుళ్ళకు తెర లేపిందన్నారు.. అమిగోస్ సంస్థ చెప్పిందే వేదవాక్కుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో క్వారీ యజమానులను తీవ్రంగా వేధించడమే కాకుండా... సంస్థ మాట వినని వారిపై కోట్ల రూపాయలు అపరాధ రుసుం వేసిందని గుత్తేదారు చంద్ర ఆరోపించారు.అమిగోస్ సంస్థ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీప బంధువులు నిర్వహిస్తున్నారని విషయం తెలిసినా అధికారులు వారినే వెనుకేసుకుని వస్తూ.... ఆ సంస్థకే సీనరీస్ కాంటాక్ట్ కట్టబెట్టడం.... సాకుగా వారికి మార్చి నెల వరకు ఉందని సాకులు చెబుతున్నారని గుత్తేదారు చంద్రశేఖర్ రెడ్డి వాపోయారు.తాను ఎంతో కష్టపడి రాప్తాడు మండలం గొందిరెడ్డి పల్లి వద్ద ఎర్రమట్టి మైన్స్ కాంటాక్ట్ తెచ్చుకుంటే... ఆఫీస్కు పిలిపించుకొని తమకు మైన్స్ ఇవ్వాలని తుపాకీతో బెదిరించారని ఆయన ఆరోపించారు. వీరి ఆగడాలకు సంబంధించి ఎక్కడ ఫిర్యాదు చేయాలో అర్థం కావడం లేదని గుత్తేదారు ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి నాయకులను కలుస్తాం : నాతో పాటు నష్టపోయిన క్వారీ యజమానులను కలిసి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న అమిగోస్ సంస్థపై చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులను కోరనున్నట్లు చంద్రశేఖర్ రెడ్డి వివరించారు.... వామపక్ష నాయకులతో కలిసి దశలవారీగా ఉద్యమానికి సిద్ధమైనట్లు ఆయన స్పష్టం చేశారు.

## ఎస్టీల సమస్యలు తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి




**బాపట్ల నవభూమి- :** ఎస్టీల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి స్పష్టం చేశారు. ఎస్టీల ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శు క్రవారం నిర్వహించారు. మా సమస్యల పరిష్కరించండి అంటూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎస్టీలు వినతి పత్రాల ద్వారా కలెక్టర్‌ను వేడుకున్నారు. ఇంటి స్థలం లేని ప్రతి ఎస్టీ కుటుంబానికి నివాస భూమి కేటాయించడానికి అధికారులు సర్వే ప్రక్రియ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. తొలుత ఆధార్ కార్డుల సర్వే పూర్తి చేయాలని, ఇల్లు లేని వారందరికీ ఇంటి పట్టాలు ఇచ్చేలా భూమి గుర్తించాలన్నారు. ఆయా కాలనీలలో ప్రభుత్వ భూములు ఖాళీగా ఉంటే ఎస్టీలకు కేటాయించాలన్నారు. ఎస్టీ కుటుంబాలను మండల ప్రత్యేక అధికారులు దత్తతు తీసుకుని ప్రభుత్వం అమలు చేసే పథకాలను వారికి వర్తింపచేయాలన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం, జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాలలో చర్చించిన అంశాలన్నిటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్టీల స్మశాన భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్మశాన భూములకు ప్రహరి గోడలు నిర్మించాలన్నారు. చీరాలలో ఎస్టీల స్మశాన భూమి ఆక్రమణలపై విచారించాలని ఆర్డీవోను ఆదేశించారు. స్టువర్టుపురంలో ఎస్టీలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆయన ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వం పంపిణీ చేసిన భూమిలో సాగు చేసుకుంటున్న గిరిజనుల వివరాలను ఆన్ లైన్ లో పొందుపరచాలన్నారు. భూమికి పట్టాలు లేని వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. వెదుళ్ళపల్లిలోని ఎస్టీ హాస్టల్ భవనంలో మార్కెట్ కొనసాగుతున్నందున అద్దె సొమ్ము గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయానికి చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా అధికారులు, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కులజనగణన కొరకు నేతాజీ ములాయం సింగ్ యాదవ్ అవిరళ కృషి

**బాపట్ల నవభూమి- :** కుల జనగణన కొరకు నేతాజీ ములాయం సింగ్ యాదవ్ అవిరళ కృషి చేశారని సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు తెలిపారు.ఆధునిక భారత దేశ చరిత్రలో అభిమానులచే నేతాజీ అని పిలిపించుకొనబడుతున్న కీర్తిశేషులు పద్మ విభూషణ్ ములాయం సింగ్ యాదవ్ 85 వ జయంతి సందర్భంగా శుక్రవారం చీరాల పట్టణంలోని ములాయంసింగ్ యాదవ్ విగ్రహానికి మేధ శ్రీనివాస రావు, సమాజవాది పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ములయం సింగ్ యాదవ్ అభిమానులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పాలేటి రామారావు చీరాల మండల మాజీ అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు యాదవ్ తదితరులు మూలాయంసింగ్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు. ములాయం సింగ్ యాదవ్ కుల జనగణన గురించి నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌ను డిమాండ్ చేస్తూ సామాజిక న్యాయ సాధనకు కుల జనగణన ఎంతో అవసరం ఉందన్నారు. బలహీన వర్గాలు కు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల రూప కల్పనకు ఎంతో ముఖ్యమని డిమాండ్ చేసిన విషయాన్ని శ్రీనివాసరావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సమాజ వాది పార్టీ నాయకులు ములాయం సింగ్ అభిమానులు లంబు సాంబయ్య యాదవ్ కాండ్రు శరత్ కుమార్ సోహిత్ యాదవ్ కొమ్మన బోయిన ఫణీంద్ర కుమార్ గవిని నారాయణ,గవిని మణి కుమార్ కటకం శ్రీనివాసరావు, ములాయం సింగ్ యాదవ్ విగ్రహ నిర్వహణ బాధ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బనానా రైలు ప్రారంభం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం

### శింగనమల రైతన్నలకు శుభ పరిణామం

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**అనంతపురం నవంబర్ 22 నవభూమి** బనానా రైలు ప్రారంభోత్సవం సందర్భంగా శింగనమల నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గములో పుట్లూరు,యల్లనూరు, నార్పల,బుక్కరాయసముద్రం మండలాలలోని 6477 ఎకరాల్లో రైతులు పండించిన 4.9 మెట్రిక్ టన్నుల అరటి విదేశాలకు ఎగుమతి అవ్వడం పట్ల నియోజకవర్గ రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఇది ఒక గొప్ప శుభపరిణామం అన్నారు. రైతులు ఎన్నో కష్టాలు ఓర్చి పండించే అరటి శింగనమల నియోజకవర్గం నుండి అత్యధికంగా ఎగుమతి అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గములోని అరటి ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అయ్యేటట్లు రైతులకు రైలు సౌకర్యం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ,వ్యవసాయ మంత్రి కింజరపు అచ్చం నాయుడు కి, కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి నుండి ముంబై కు రైలు వెల్లుటకు పకడ్బందీగా సౌకర్యాలు కల్పించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి,జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులు కు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ధన్యవాదాలు తెలిపారు.

## మాడుగులలో ఘనంగా సత్య సాయి సేవా కార్యక్రమాలు

**మాడుగుల నవంబర్ 22 నవభూమి** భగవాన్ శ్రీ సత్యసాయి 99 వ జయంతి వేడుకలలో భాగంగా శుక్రవారం మాడుగుల సాయి సేవా సమితి ఆధ్వర్యం లో స్థానిక మోదమాంబ కొలనీ లో సేవా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కె.అప్పలనాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా బాబా పేరు మీద మొక్కలను నాటీ కార్యక్రమాన్ని చేపట్టారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పల్లు , రొట్టెలు , బాబా విభూతి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో బాబా సమితి సభ్యులు శ్రీనివాసు , బలరాం , రాజకొండ , మూర్తి తదితరులు పాల్గొన్నారు.





# అంతర్జాతీయ స్థాయికి అనంత అరటి

- తాడిపత్రి నుంచి ముంబైకి అరటి ఉత్పత్తులతో వెళ్లే బనానా రైల్ ప్రారంభం..
- తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి బనానా రైల్‌ను పచ్చ జెండా ఊపి ప్రారంభించిన
- ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ,కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి

**అనంతపురం, నవంబర్ 22 నవభూమి** అంతర్జాతీయ స్థాయికి అనంతపురం జిల్లా అరటి ఉత్పత్తులు చేరుతున్నాయి. తాడిపత్రి రైల్వే స్టేషన్ లో శుక్రవారం తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ముంబైకి అరటి ఉత్పత్తులతో వెళ్లే బనానా రైల్ ను ప్రారంభించడం జరిగింది. ముంబై నుంచి షిప్ ద్వారా ఇరాక్ దేశానికి అరటి ఉత్పత్తులు వెళ్లనున్నాయి. విజయవాడ నుంచి వర్చువల్ గా పాల్గొని బనానా రైల్ ను వ్యవసాయ మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్ ఐఏఎస్, ఏపీ. గుంటూరు హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు ఐఏఎస్, తదితరులు ప్రారంభించారు. అనంతరం తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి బనానా రైల్ ను పచ్చ జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, న్యూఢిల్లీ ఏపీఈడీఏ జనరల్ మేనేజర్ వినీత సుధన్షు, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్/ సీనియర్ జనరల్ మేనేజర్ అనిత బారిక్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వర్చువల్ గా పాల్గొన్న వ్యవసాయ మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్ ఐఏఎస్ మాట్లాడుతూ 2003లో తాను అనంతపురం జిల్లా కలెక్టర్ గా పని చేసిన సమయంలో ఎడారి అభివృద్ధికి ప్రణాళిక అమలు చేసేవారమని, 23 సంవత్సరాలు కాలంలో జిల్లాను ఫ్రూట్ హబ్ గా మార్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు, అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంత జిల్లా నుంచి బనానా రైలు ప్రారంభించడం ఒక మైల్ స్టోన్ వంటిదని, ఇది చాలా శుభ సందర్భం అన్నారు. జిల్లాలో తొమ్మిది రకాల పండ్లు పండించడం జరుగుతుందని, జిల్లాలో పండించే మస్క్ మిలన్ ఎంతో రుచికరంగా ఉంటుందన్నారు. జిల్లా నుంచి పండించే ఉత్పత్తులు అంతర్జాతీయ స్థాయికి చేరుకోవాలని, ఇందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంత జిల్లా అరటిని దేశంలోనే కాదు ప్రపంచంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. అరటి ఉత్పత్తులకు మంచి లాభాలు రావాలంటే ఎగుమతి నాణ్యత రావాలని, దీంతో రైతులకు మంచి దిగుబడితోపాటు మంచి ధర కూడా వస్తుందనే ఆలోచనతో 2016 లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో ఆలోచించి రైతులకు అనేక సదుపాయాలు కల్పించారన్నారు. ఇప్పుడు ఫలితాలు కనిపిస్తూ 1,00,000 టన్నులు ఎగుమతి చేసే స్థాయికి జిల్లా చేరుకోవడం జరిగిందని, ఇది సీఎం ముందు చూపుతోనే సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో 25 నుంచి 30 శాతం వరకు అరటి ఉత్పత్తిలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవాలన్నారు. వచ్చే ఏడాది అరటి ఉత్పత్తుల ఎగుమతిని మరింత పెంచి అనంతపురం జిల్లాకు గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు జిల్లా అధికారులు సహకారం అందించాలని, తమ వంతు సహకారం అందిస్తామన్నారు. పార్లమెంట్లో కూడా జిల్లా నుంచి కిసాన్ రైలు ఏర్పాటు చేసే అంశంపై మాట్లాడడం జరిగిందని, కిసాన్ రైల్వే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అరటి









ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి ఎగుమతి చేయడం వల్ల 10 - 15 రూపాయల అధిక ధర రైతులకు వస్తుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. మాట్లాడుతూ అనంతపురం జిల్లాను వివిధ ఉద్యాన పంటల ఉత్పత్తికి కేంద్రంగా పరిగణించవచ్చన్నారు. జిల్లాకు ప్రత్యేకమైన వాతావరణ పరిస్థితులు మరియు సామర్థ్యాలు ఉన్నాయని, ఇవి ఏడాది పొడవునా వివిధ ఉద్యాన పంటల సాగుకు అనుమతిస్తాయని, ఇది నాణ్యమైన రుచికరమైన పండ్లను ఉత్పత్తి చేయడానికి ప్రసిద్ధి చెందిందన్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ రతనాలసీమ అని, బనానా రైల్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# కిశోర బాలికల్లో రక్తహీనత పూర్తిగా అరికట్టాలి

**బాపట్ల-నవభూమి:** కిశోరి బాలికల విద్య, ఎదుగుదల, ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కిశోరి వికాసం కార్యక్రమంపై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది.కిశోరి బాలికల్లో రక్తహీనత పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ చెప్పారు. 11 నుంచి 18 సంవత్సరాలలోపు బాలికలను కిశోరి వికాసం పరిధిలోకి తీసుకురావాలన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 64.8 శాత రక్తహీనత ఉన్నట్లు సర్వేలున్నాయన్నారు. బాలికలలో స్వయం రక్షణ, ఆత్మస్థైర్యం, ఆరోగ్యం మెరుగుపడేలా చైతన్య పరచాలన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. 1098 చైల్డ్ లైన్ అమల్లో ఉన్న విషయాలపై బాలలకు అవగాహన కల్పించాలన్నారు. బాలల హక్కులు పరిరక్షించడం కొరకు 10శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం జిల్లాస్థాయిలో కమిటీ ఏర్పాటు అయ్యిందన్నారు. మండల స్థాయిలో ఎనిమిది మందితో కమిటీని సత్వరమే ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గ్రామస్థాయిలో ఏడుగురు అధికారులు ఉండేలా కమిటీ నిర్మాణం జరగాలన్నారు. ఈనెల 26వ తేదీలోగా జిల్లా స్థాయి శిక్షణ పూర్తి చేయాలన్నారు. మండల స్థాయిలో ఈనెల 27 నుంచి 30వ తేదీలోగా శిక్షణలు పూర్తి చేయాలన్నారు. కౌమార దశలో ఉన్న బాలికల ఎదుగుదలకు సంరక్షణ కల్పించాలన్నారు. కిశోరి బాలికలు 36.4 శాతం విద్యాభ్యాసానికి దూరంగా ఉన్నారన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా మంచి ఫలితాలు లభిస్తాయి అన్నారు. జిల్లాస్థాయి కమిటీ నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, కమిటీలోని జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ హాస్టల్ సమస్యలు పరిష్కారానికి కృషి

## డిఈఓ శామ్యూల్ పాల్




**కోసిగి.నవంబర్22 (నవభూమి)** మండల కేంద్రమైన కోసిగిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ సమస్యలు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా విద్యా శాఖ అధికారి, కోసిగి మండలం స్పెషల్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ అన్నారు.శుక్రవారంనాడు కోసిగికి వచ్చి సంత మార్కెట్ లోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లోని అక్షరాస్యత లో కోసిగి మండలం ఎంతో వెనుకబడి ఉందని, అక్షరాస్యత పెరగాలంటే వార్డెన్ లుకుడా దగ్గరుండి కృషి చేయవలసి ఉంటుందన్నారు.హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు.గురుకుల, కెజిబివి పాఠశాలల తరహాలో ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లను తీర్చిదిద్దుతామని తెలిపారు.ఆలాగే మండలంలో భారీగా వలసలు వెల్లుతున్నారని , అందువల్ల వారి పిల్లలకోసం ఇంటిగ్రేటెడ్ హాస్టల్లోనే సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు.ఇందులో కోసిగి ఎంఇఓ లు మైనుద్దీన్, శోభారాణి, హాస్టల్ వార్డెన్ కోటేశ్వరరావు, సీఆర్పీ లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు చిన్నేపల్లి విద్యార్థి ఎంపిక



**పెద్దపంజాణి నోవభూమి నవంబర్ 22** పెద్దపంజాణి మండలంలోని చిన్నేపల్లి గ్రామం జడ్పీ హైస్కూల్ నందు ఉర్దూ విద్యార్థి ఆర్ సి పురం నెత్తకుప్పం పాఠశాలలో జరిగిన అండర్ 14 స్థాయి త్రోబాల్ క్రీడలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎస్ పీ మహమ్మద్ సయీద్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు ఈనెల 28న పూతలపట్టు జడ్పీ పాఠశాల నందు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు హెచ్ఎం భాస్కర్. ముక్తార్ అహ్మద్. పిడి భవాని మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు

# మరింత పటిష్ఠంగా సోషల్ మీడియా సెల్

**తిరుపతి-నవభూమి:** సైబర్ క్రైం సెల్‌కు అనుబంధంగా ఉన్న సోషల్ మీడియా సెల్‌ను మరింత పటిష్ఠ పరచడానికి చర్యలు చేపట్టారు. ఈ సెల్‌కు అవసరమైన అన్ని అధికారాలు కట్టబెట్టడానికి జిల్లా అధికారులు ఆలోచిస్తున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలో దాదాపు 16 కేసులు నమోదైనట్లు అ?ధికారులు చెప్పారు. ఇన్‌స్టా, వాట్సాప్, ఎక్స్ మాధ్యమాల్లో అసభ్యకర మెసేజీలు పోస్టు చేస్తున్న వారికి 41 ఏ నోటీసులు అందించడం.. మరోవైపు కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. అయినా కొందరు అటు అధికారులు.. ఇటు ప్రభుత్వ అధినేతలను టార్గెట్‌గా చేసుకుని ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట నుంచి వాట్సాపలు, ఇన్‌స్టా ద్వారా అసభ్యకర పోస్టులు పెడుతూనే ఉన్నారు. దీన్ని గుర్తించిన అధికారులు సోషల్ మీడియా సెల్‌కు అవసరమైన బాధ్యతలు, అధికారాలు కట్టబెట్టాలని ఆలోచిస్తున్నారు. కాగా, సోషల్ మీడియాలో పేరు ఒకరిది.. అకౌంటు మరొకరు హ్యాండిల్ చేస్తుండటం ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. నచ్చని పార్టీ నాయకుడిపై అసభ్యకరంగా పోస్టింగ్ లేదా మార్ఫింగ్ చేసిన ఫొటోలను అప్‌లోడ్ చేయడం వంటి వ్యవహారాలన్నీ చేస్తున్న హ్యాండిలర్స్ ఎక్కువగా యువకులే ఉన్నట్లు తెలిసింది.

## మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

# ప్రతి పాఠశాలలో నిర్వహించాలి

## విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్

**బాపట్ల-నవభూమి :** మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ డిసెంబర్ 7వ తేదీన ప్రతి పాఠశాలలో నిర్వహించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ చెప్పారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశం ద్వారా బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి హాజరయ్యారు. ప్రతి విద్యార్థికి హెల్త్ కార్డులు జారీ చేస్తామని ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిధర్ ప్రకటించారు. ప్రయోగాత్మకంగా ప్రతి నియోజకవర్గానికి ఐదు పాఠశాలలను ఎంపిక చేసి అందులోని విద్యార్థులందరికీ హెల్త్ కార్డులు ఇస్తామన్నారు. బడి వైపు ఒక అడుగు-తల్లిదండ్రులతో ముచ్చట్లు కార్యక్రమాల నిర్వహణపై ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులపై చర్చించాలని అధికారులను ఆయన ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించాలన్నారు. ప్రజా ప్రతినిధులంతా ఒక పాఠశాలలోనే గాకుండా ప్రతి పాఠశాలలోనూ ఎవరో ఒకరు హాజరయ్యేలా చూసుకోవాలన్నారు. ఆ పాఠశాల నుంచే ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. ఆ పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను ఆహ్వానించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ పై విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించిన తదుపరి విద్యార్థుల తల్లులతో రంగవల్లులు ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్న భోజనంలో తల్లిదండ్రులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను గుర్తిస్తూ త్రీ స్టార్, టు స్టార్, వన్ స్టార్ క్యాటగిరీలలో ఆయా పాఠశాలలను ఉంచాలన్నారు. నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా ఈ



కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ విషయాలను తల్లిదండ్రులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి అపార్ ఐడి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి విద్యాశాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

**పుల్లల చెరువు-నవభూమి నవంబర్ 22:** ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమం పుల్లల చెరువు మండలం గారపెంట మురికీ మళ్ళ గూడెలలో ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంతరావు నాయక్ మాట్లాడుతూ 2024 అక్టోబరు 2న జార?ండ్ లోని హజారీబాగ్ లో ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారన్నారు.గిరిజన, చెంచులకు 79,156 కోట్ల వ్యయంతో దాదాపు 63,843 గిరిజన గ్రామాల్లో సాంఘిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, జీవనోపాధిని అభివృద్ధి చేయడం ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమ లక్ష్యమని ఆయన అన్నారు.30 రాష్ట్రాలు, 4కేంద్రపాలిత ప్రాంతాల్లోని 549 జిల్లాల్లోని 2,911 బ్లాకుల్లో ఉన్న 5.38 కోట్ల మందికి ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుంది. కేంద్ర ప్రభుత్వ 17 మంత్రిత్వ శాఖలు, విభాగాల్లోని 25 ప్రత్యేక విభాగాలను ఇది ఏకీకృతం చేస్తుంది.ధర్తీ ఆబ కార్యక్రమంతో పాటు, ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పీఎం-జన్ మన్ కింద ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించారు.ఇది అత్యంత దుర్బల గిరిజన సమూహాల అభ్యున్నతి కోసం ఉద్దేశించిన కార్యక్రమం.ఆధార్ నమోదు, కుల



ధ్రువీకరణ పత్రాలు, పీఎం-జనధన్ యోజన, ఆయుష్మాన్ కార్డులు సహా నిర్దేశిత సహకారాన్ని అందించడం ఈ పథకం కార్యాచరణలో భాగం.కుటుంబాల్లో సాధికారత కల్పించి, దేశ సామాజిక-ఆర్థిక ప్రధాన స్రవంతితో వారిని ఏకీకృతం చేయడం కోసం.. ఎక్కువమందిని చేర్చడం, స్థానిక భాగస్వామ్యం, బలమైన సమన్వయంపై ఈ కార్యక్రమం ప్రత్యేకంగా దృష్టిసారిస్తుందన్నారు .అనంతరంగా రపెంట ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పుల్లల చెరువు మండల అధికారి వసంతరావు నాయక్. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ప్రిన్స్ పాల్ కు సూచించారు.చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు.విద్యార్థులను ఆహారం అందించే విధానం,మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ వార్డీ శ్రీనివాసులు, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ శామ్యూల్, మురికీమళ్ళ విద్య కమిటీ చైర్మన్ బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి. బయాన్న , ఉప సర్పంచ్ బాణావత్ లక్ష్మ నాయక్, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# 25 మందిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు



**పుల్లల చెరువు-నవభూమి నవంబర్ 22:** మండల పరిధిలో ఎవరైనా మద్యం బెల్టు షాప్‌లు నిర్వహించిన యెడల వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము. ఇప్పటికే పుల్లలచెరువు మండల పరిధిలో మద్యం బెల్టు షాప్‌లు గతములో నిర్వహించిన వ్యక్తులు నిర్వహిస్తారు అని అనుమానం ఉన్న వ్యక్తులు 25 మంది ని గుర్తించి వారి పై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసి, పుల్లలచెరువు తహశీల్దార్ వద్ద హాజరుపరచినట్లు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ యల్.సంపత్ కుమార్ తెలిపినారు.

# చెత్త నుంచి సంపద ఏదీ?

**పెద్దతిప్పసముద్రం-నవభూమి :** చెత్త నుంచి సంపద సృష్టి ఏమో గాని లక్షలు వెచ్చించి నిర్మించిన డంపింగ్‌యార్డులను నిరుప యోగంగా మూలనపడివేసిన వైనం పీటీఎంలో దర్శనమిస్తోంది. ఇక్కడే కాదు అనేక పంచా యతీ లలో చెత్తనుంచి సంపద సృష్టి కాగితాలకే పరిమి తమవుతోందని పలువురు వాపోతున్నారు. పీటీ ఎం మండలంలోని మద్దయ్యగారిపల్లెలో డంపింగ్ యార్డును వాడుకోకుండా నిరపయోగంగా పక్కన పడేశారు. అంతేకాకుండా గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు పడవేసి దిబ్బలుగా మార్చ డంతో వాటి నుంచి వస్తున్న దుర్గంధంవల్ల ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పారిశుధ్యంపై నిర్లక్ష్యమెందుకో..? గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా ఆయా పంచాయతీల్లో పంచాయతీ కార్మికులు,గ్రీన అం బాసిడర్లు అనుకున్న స్థాయిలో లేకపోవడం, పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో పారిశుధ్యం పడకేసింది.